పట్టణాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా..

అన్ని మున్సిపాలిటీల్లో మాస్టర్ ప్లాన్-2050

- వచ్చే యేడాది మార్చి నాటికి రూపకల్పన
- సీఎం సూచనలతో మునిసిపల్ అధికారులు కసరత్తు
- ప్రతిపాదనల రూపకల్పనకు ప్రణాళికలు
- 'అర్బన్ తెలంగాణ - అభివృద్ధి నమూనా'లో భాగం
- బ్లూ-గ్రీన్, గ్రీన్ మొబిలిటీ, గ్రీన్ ప్రాజెక్టులు సైతం అమలు
- ఇక వరంగల్ మాస్టర్‌ప్లాన్ 2040కి కాలం చెల్లినట్టే!





హనుమకొండ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : 'అర్బన్ తెలంగాణ - అభివృద్ధి నమూనా.' నినాదంతో అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న వినూత్న కార్యక్రమం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ మహానగర పాలక సంస్థ (జీడబ్ల్యుఎంసీ)తో పాటు తొమ్మిది మున్సిపాలిటీలకు మహర్దశ పట్టనున్నది. జీడబ్ల్యుఎంసీతో పాటు మున్సిపాలిటీలకు వచ్చే యేడు మార్చికల్లా మాస్టర్ ప్లాన్-2050 తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వరంగల్ కార్పొరేషన్‌తో పాటు మిగతా మున్సిపాలిటీలు జనగామ, మహబూబాబాద్, నర్సంపేట, పరకాల, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్, వర్ధన్నపేట, భూపాలపల్లి మున్సిపాలిటీలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తొలివిడతగా వరంగల్ కార్పొరేషన్‌తో పాటు మేజర్ మున్సిపాలిటీలైన జనగామ, మహబూబాబాద్, నర్సంపేట, పరకాల మున్సిపాలిటీలకు ఈ మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నది. రెండో విడతగా మిగతా మున్సిపాలిటీలపై దృష్టి సారించనున్నది.

సీఎం ఆదేశం మేరకు..

కొద్ది రోజుల కిందట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'అర్బన్ తెలంగాణ - అభివృద్ధి నమూనా' గురించి వరంగల్‌లోనే సూత్రప్రాయంగా వెల్లడించారు. వరంగల్ నగరాభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, వరంగల్ నగర పాలక సంస్థ, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థతో పాటు ఇతర మునిసిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంతో అర్బన్ అభివృద్ధి నమూనాపై దిశా నిర్దేశం చేశారు. ఇందులో భాగంగానే వరంగల్ మహానగర పాలక సంస్థ మాస్టర్-2050 ప్లాన్‌ను తెరమీదికి తీసుకువచ్చారు. ప్రస్తుతం సిద్ధంగా వరంగల్ మాస్టర్ ప్లాన్-2040 ఆమోదానికి సంబంధించిన అంశం చర్చకు వచ్చినప్పుడు సీఎం దీనిని యథాతథంగా ఆమోదించడానికి విముఖత వ్యక్తం చేశారు. పెరిగిన నగర జనాభా, అవసరాల దృష్ట్యా ఈ మాస్టర్‌ప్లాన్‌కు కాలం చెల్లిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో అనుసరించిన అసంబద్ధ అర్బన్ అభివృద్ధి విధానాల వల్ల అంతా అస్తవ్యస్తంగా మారిందని, మాస్టర్‌ప్లాన్ ఆమోదించకుండా పదేళ్లు తొక్కిపెట్టడం వల్ల నగరం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందలేకపోయిందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో 'అర్బన్ తెలంగాణ - అభివృద్ధి నమూనా'లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త అర్బన్ ప్రణాళికను అమలు చేయబోతున్నట్టు సూచనాప్రాయంగా తెలియచేశారు. ప్రజల మౌలిక అవసరాలు, భవిష్యత్తులో నగర విస్తరణ, పెరిగే జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ నగర మాస్టర్‌ప్లాన్-2040ని సవరించి వచ్చే 26 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ -2050ను రూపొందించాలని ఆదేశించారు. అయితే ఇదే అభివృద్ధి నమూనాను ఒక్క వరంగల్ నగరానికే కాకుండా యావత్ తెలంగాణ పట్టణాలకు వర్తించేలా అన్ని మున్సిపాలిటీల్లో అమలుకు కూడా 2050 మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. జీడబ్ల్యుజీఎంసీతో పాటు తొమ్మిది మున్సిపాలిటీల అధికారులు ఈ దిశగా కసరత్తు చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ -2050లో చెరువుల అభివృద్ధికి బ్లూ-గ్రీన్, కాలుష్య నివారణకు గ్రీన్ మొబిలిటీ, ఉద్గారాల నివారణకు, సౌరవిద్యుత్ వినియోగం ప్రొత్సహించే దిశగా గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు భాగంగా ఉంటాయి.

మునిసిపాలిటీలకు మహర్దశ

'అర్బన్ తెలంగాణ - అభివృద్ధి నమూనా'లో ఉమ్మడి జిల్లాలోని వరంగల్ నగర పాలకసంస్థతో పాటు ఈ తొమ్మిది మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రాధాన్యత లభించనున్నది. వచ్చే యేడు మార్చి కల్లా ఇందుకు సంబంధించి మాస్టర్‌ప్లాన్ -2050 తయారు కానున్నది. రానున్న 26 ఏళ్లలో అభివృద్ధి చెందనున్న పట్టణాలను దృష్టిలో పెట్టుకొని దీన్ని రూపొందించబోతున్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ (జీడబ్ల్యుఎంసీ)తో పాటు ఈ మునిసిపాలిటీలు ఇందులో భాగం కానున్నాయి. మునిసిపాలిటీల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ పట్టణ సమగ్ర రవాణా, ఆర్థిక ప్రణాళికలను మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేయాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు సూచించింది. మాస్టర్ ప్లాన్ -2050తో జిల్లాలోని మునిసిపాలిటీలకు భవిష్యత్తులో ఎన్నో ప్రయోజనాలు ఒన గూరుతాయని అధికారులు వివరిస్తున్నారు. బ్లూ-గ్రీన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలకు కలిపి 2024-26 సంవత్సరాల్లో రూ.13,700కోట్లను వ్యయం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందులో జిల్లాలోని పురపాలికలకూ నిధులు సమకూరుతాయి. దీంతో మౌలిక వసతులు మెరుగుపడతాయి. రాష్ట్రంలో 130 చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.350కోట్లను వెచ్చించనున్నది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలోని మునిసిపాలిటీల్లోని చెరువుల సంరక్షణకు సింహభాగం నిధులు అందనున్నాయి.

పలు ప్రాజెక్టులు

వరంగల్ కార్పొరేషన్‌తో పాటు జనగామ, మహబూబాబాద్ మునిసిపాలిటీలు చాలా పెద్దవి. పైగా వ్యాపారర, వాణిజ్య కేంద్రాలు. గ్రానైట్, లేటరైట్, ఇతరత్రా ముడిసరుకులు, వ్యవసాయ ఉత్పత్తులు పెద్ద ఎత్తున ఇక్కడి నుంచి రవాణా అవుతాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని రవాణాపరంగా వాతావరణ కాలుష్యం జరగకుండా నివారించేందుకు బ్లూ-గ్రీన్ ప్రాజెక్టు అమలుకు చర్యలు తీసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాల్సిందిగా మునిసిపాలిటీలకు ఆదేశాలు జారీ చేసింది. ప్రతీ పట్టణానికి సమగ్ర రవాణా, ఆర్థిక ప్రణాళికలను మాస్టర్ ప్లాన్‌లో భాగం చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. ఇందులో భాగంగా ప్రతీ పట్టణంలో బ్లూ-గ్రీన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపడుతోంది. బ్లూగ్రీన్ ప్రాజెక్టులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని మున్సిపాలిటీల్లో ఉన్న గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ, వాటి సుందరీకరణతో పాటు వరదల నియంత్రణ, వ్యర్థాల నిర్వహణ, పట్టణాల్లో హరితవనాల పెంపకం వంటివి చేపడతారు. ఇక గ్రీన్ మొబిలిటీ (హరిత రవాణా) ప్రాజెక్టుల్లో భాగంగా వరంగల్ నగరంతోపాటు జనగామ, మహబూబాబాద్, నర్సంపేట, పరకాల, భూపాలపల్లి వంటి పెద్ద పట్టణాల్లో విద్యుత్ వాహనాలను పెద్ద ఎత్తున వినియోగించేలా ప్రోత్సహించి కాలుష్యాన్ని తగ్గిస్తారు. అవసరమున్న రద్దీ కూడళ్లలో పెద్దసంఖ్యలో ఫ్లైఓవర్ల నిర్మాణం వంటివి చేపడతారు. గ్రీన్ ఎనర్జీ పట్టణాల పేరుతో ప్రత్యేక ప్రాజెక్టులు కూడా చేపడతారు. నిర్మాణరంగంలో కర్బన్ ఉద్గారాలు వెలువడకుండా ఆధునాతన పర్యావరణ పరిరక్షణ పరిజ్ఞాన వినియోగం, సౌర విద్యుత్ వినియోగం వంటి గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలు చేపడతారు.



బాలత్రిపుర సుందరిగా భద్రకాళి

- వృషభ మృగజింక వాహనంపై ఊరేగిన అమ్మవారు
- వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం
- అమ్మవారికి బంగారు కిరీటం అలంకరణ
- వేడుకలను ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

7

ధాన్యం సేకరణ చేపట్టాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సత్యశారద

వరంగల్ కలెక్టరేట్, అక్టోబరు 3: ధాన్యం సేకరణ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలని కలెక్టర్లను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ధాన్యం సేకరణ కోసం ముందస్తు ఏర్పాటు చేసుకొని సిద్ధంగా ఉండాలన్నారు. గత సంవత్సరంలో పోలిస్తే ఈ సంవత్సరం కొనుగోలు కేంద్రాల పెంపుకోసం దృష్టి సారించాలని సూచించారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500బోనస్ ఇస్తుందని, సన్న, దొడ్డు రకాల కోసం వేర్వేరుగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. తరుగు, తాలు పేరుతో రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. టీచర్ల భర్తీకి అన్ని జిల్లాల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోందని, ఈ నెల 5వ తేదీలోపు వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. దసరా పండగకు ముందే ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు జారీ చేయనున్నట్లు సీఎం తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల విషయంలో ప్రభుత్వ ఆదేశాలు తూచ తప్పకుండా పాటిస్తామన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ప్రభుత్వం సూచించిన నియమనిబంధనలు పాటించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముసలమ్మకుంటకు మామిడి మార్కెట్

అధికారుల స్థల పరిశీలన.. తరలింపునకు సన్నాహాలు



ముసమ్మకుంట వద్ద స్థల పరిశీలన చేస్తున్న అధికారులు, వ్యాపారులు

వరంగల్ సిటీ, అక్టోబరు 3: ఏనుమాముల మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న ముసలమ్మకుంట గోదాముల వద్ద ఉన్న పదెకరాల స్థలంలోకి మామిడి మార్కెట్‌ను తరలించేందుకు రంగం సిద్ధమైంది. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పోలెపాక నిర్మల, పండ్ల మార్కెట్ వ్యాపారులు, చాంబర్ ప్రతినిధులు స్థల పరిశీలన చేసి మామిడి సీజన్‌లో క్రయవిక్రయాలకు అనువైన స్థలంగా గుర్తించారు. తదుపరి చర్యలపై పండ్ల వ్యాపారులు రాతపూర్వకంగా ఇస్తే అది కార్యరూపం దాల్చనున్నట్లు అధికారులు తెలిపారు. ఏనుమాముల మార్కెట్ కమిటీ పరిధిలోని లక్ష్మీపురం పండ్ల మార్కెట్‌లో 20ఏళ్లుగా సీజన్‌లో మామిడి క్రయవిక్రయాలు నిర్వహించేవారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా మామిడి కాయలను విక్రయించేందుకు లారీలు, డీసీఎంలు, టాటా ఏసీలలో రైతులు పెద్దఎత్తున తరలివస్తారు. పండ్ల మార్కెట్ నిర్వాహణకు లక్ష్మీపురం మార్కెట్ ఇరుకుగా మారిందని వ్యాపారుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఏడేళ్లక్రితం పండ్ల మార్కెట్‌కు జక్కులొద్దిలో పదేకరాల స్థలాన్ని కేటాయించింది. అది వ్యాపారులకు అనువుగా లేదని వ్యాపారులు అక్కడి వెళ్లలేదు. మరోపక్క లక్ష్మీపురలో మోడల్ కూరగాయల మార్కెట్‌ను నిర్మించారు. పండ్ల మార్కెట్ స్థానంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం జరుగుతుంది. ఈ నేపథ్యంలో వ్యాపారులు మామిడి సీజన్ క్రయ విక్రయాలకు ఇబ్బంది లేకుండా ఉండాలని ధర్మారం ప్రాంతంలో నాలుగు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసుకుని నడిపించారు. అది కూడా సరిపోవడం లేదని, సుమారు పదెకరాల స్థలం కావాలని కొద్దికాలంగా వ్యాపారులు మార్కెట్ కమిటీ అధికారుల దృష్టికి తీసుకొస్తున్నారు. ఈనేపథ్యంలో ఎట్టకేలకు గురువారం మార్కెట్ కార్యదర్శి నిర్మల, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవిందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, పండ్ల మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు వెల్ది సాంబయ్య, ప్రధాన కార్యదర్శి దొంగల చెన్నమల్లు యాదవ్ తదితరులు ముసమ్మకుంట గోదాముల స్థలాన్ని పరిశీలించారు.

కేటీఆర్‌పై వ్యాఖ్యలను నిరూపించాలి..

- నిజమని తేలితే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- మంత్రి సురేఖకు మాజీ ఎమ్మెల్యే నరేందర్ సవాల్



ధర్నాలో పాల్గొన్న నన్నపునేని నరేందర్

ఖిలావరంగల్, అక్టోబరు 3: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సవాల్ విసిరారు. మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం వరంగల్ లేబర్‌కాలనీ జంక్షన్‌వద్ద బీఆర్ఎస్ నాయకులతో కలిసి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ మాజీమంత్రి కేటీఆర్‌పై మంత్రి సురేఖ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. సురేఖ తక్షణమే కేటీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. వరంగల్ జిల్లా అంటే రాణిరుద్రమదేవి పౌరుషం, అలాంటి రాణీరుద్రమదేవి ఏలిన గడ్డ వరంగల్ పరువు ప్రతిష్ఠలను సురేఖ దిగజార్చారన్నారు. ఒక ఆడపిల్ల జీవితం గురించి అనుచిత వ్యాఖ్యలు చేసి ఇలా రోడ్డుమీద వేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోకుండా హైడ్రా పేరుతో కొత్త నాటకం ఆడుతోందన్నారు. ధర్నాతో ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. మిల్స్‌కాలనీ పోలీసులు నచ్చజెప్పి శాంతింపజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మరుపల్ల రవి, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.





ఫ్యామిలీ డిజిటల్ కార్డు

- కుటుంబాల సమగ్ర సమాచారంతో కార్డు రూపకల్పన
- మంత్రి కొండా సురేఖ
- దేశాయిపేటలో సర్వే ప్రారంభం



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

పోచమ్మమైదాన్, అక్టోబరు 3: రాష్ట్రంలోని ప్రజలకు ఒక కుటుంబం, ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ కార్డులను అందజేయనున్నామని దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గ్రేటర్ వరంగల్ నగరంలోని 12వ డివిజన్ దేశాయిపేటలో గురువారం ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా చేపడుతున్న డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే ఘనంగా ప్రారంభమైంది. మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై సర్వే ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్యామిలీ యూనిట్‌గా కార్డు అందజేయాలని సంకల్పించి, సంబంధిత కుటుంబం డేటా కార్డులో నిక్షిప్తమై ఉండేలా డిజిటల్ కార్డు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు సర్వే నిర్వాహణకు 150 గృహాలను సర్వే చేస్తున్నట్లు వెల్లడించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. పథకాల అమలులో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్తుతోపాటు రూ.500 గ్యాస్ సిలిండర్లు అందజేయడం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.ఐదు నుంచి పది లక్షలకు పెంచడం, రైతులకు రుణమాఫీ చేయడం, ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించే క్రమంలో రేషన్ కార్డుల కోసం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారద, మునిసిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, గ్రేటర్ మేయర్ గుండు సుధారాణి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, తహసిల్దారు మహ్మద్ ఇక్బాల్, కార్పొరేటర్లు కావటి కవిత, సురేష్‌జోషి, బస్వరాజు కుమారస్వామి, ఫుర్ఖాన్, కాంగ్రెస్ నాయకులు కంకల సదానందం, మహ్మద్ ఆయూబ్, గిన్నారపు రాజు పాల్గొన్నారు.

ఇది రైతుల పక్షపాతి ప్రభుత్వం

ఏకకాలంలో రైతు రుణమాఫీ

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

చౌటపెల్లిలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క


పర్వతగిరి, అక్టోబరు3 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, ఏకకాలంలో రైతుల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం పర్వతగిరి మండలంలోని చౌటపెల్లిలో సొసైటీ నూతన భవనం, 500 మెట్రిక్ టన్నుల గోదాముల ప్రారంభోత్సవం, కొంకపాక నుంచి షాపురం వరకు రూ.2కోట్లతో చేపట్టనున్న రోడ్డు పనులు, కొంకపాక నుంచి జమాల్‌పురం వరకు రూ.2.57 కోట్లతో రోడ్డు పనులు, జమాల్‌పురం నుంచి వడ్లకొండ వరకు రూ.2.40 కోట్లతో రోడ్డు పనులు, బూర్గుమళ్ల నుంచి చింతకుంట తండా వరకు రూ.2కోట్లతో రోడ్డు పనులు, అనంతారం నుంచి నలబెల్లి వరకు రూ.70 లక్షల రోడ్డు పనులు, అనంతారం నుంచి లోహిత వరకు రూ.1.80 కోట్లతో రోడ్డు పనులకు వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజుతో కలిసి శంకుస్థాపన చేశారు. అంతకుముందు సొసైటీ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రైతుల కోసం నిరంతరం తపనపడే ప్రభుత్వం తమదని, తాము ఇచ్చిన హామీలను ఒక్కొక్క టిగా నెరవేరుస్తున్నామన్నారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకుని రేవంత్ సర్కారు ముందుకు నడుస్తుందని, బీఆర్ఎస్ పాలనలో వాళ్లు చేసిన అప్పులకు తాము ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నామన్నారు. బతుకమ్మకు చెరువు లకు అవినాబావ సంబంధం ఉందని గ్రామాల్లో, పట్టణాల్లో చెరువులను కాపాడుకోవాలన్నారు. చెరువులను ఆక్రమించి అక్రమంగా కట్టిన ఇళ్లను కూల్చివేస్తే ప్రతిపక్షాలు ఓర్చుకోలేకపోతున్నాయని మండిపడ్డారు. త్వరలోనే అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు. తమకు వేతనాలు చెల్లించడం లేదని జీపీ కార్మికులు మంత్రికి వినతిపత్రం ఇవ్వగా, ఇటీవలే గ్రామ పంచాయతీలకు రూ.157 కోట్లు విడుదల చేశామని, వెంటనే వారికి జీతాలు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ చీరలపై కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, త్వరలోనే ఆడపడుచులకు నాణ్యమైన చేనేత చీరలను పంపిణీ చేస్తావన్నారు. తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయిల్‌సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు, కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, అడిషినల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, చౌటపెల్లి, పర్వతగిరి సొసైటీ ఛైర్మన్లు గొర్రె దేవేందర్, మనో జ్‌గౌడ్, నాయకులు అనీల్‌రావు, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



విజయవంతమైన 2వ వారం

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,11.30,1.10,1.30,4.20,5.15,7.30,10.20,10.40 4DX: 2.20,8.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.05,10.20,12.25,12.50,3.50,4.10,6.50,7.10,10.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,11.15,2.50,6.25,7.25,10.00,11.00
NOX1 ఎం.పి మాల్ - కాచిగూడ 10.45,11.45,2.20,5.55,6.55,9.30
NOX1 జిఎస్‌ఎమ్ - మదీనగూడ 10.45,11.15,12.15,2.20,2.50,3.50,5.55,6.25,7.25,9.30,10.00,11.00
NOX1 వెక్టెస్ సత్య - కవాడిగూడ 11.15,12.05,2.50,3.40,6.25,7.15,10.00,10.50
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.30,1.00,4.10,7.00,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
సినీటౌన్ - మియాపూర్ 10.00,12.00,3.30,7.00,10.30


విజయవంతమైన 2వ వారం

MASS JATHARA



వరంగల్ · నిజామాబాద్ · ఖమ్మం · మహబూబ్‌నగర్ · మెదక్ · కరీంనగర్ · నల్గొండ · రంగారెడ్డి · రాయచూర్ · ఆదిలాబాద్

విజయదశమి శుభాకాంక్షలతో ఈనెల 10న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినీటౌన్ - మియాపూర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఎస్2 నోమ - మల్లాపూర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
NOX1 జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	స్కై మాల్ - సనత్‌నగర్
NOX1 ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
NOX1 జిఎస్‌ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
NOX1 వెక్టెస్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
NOX1 అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR పివిఆర్ సినిమాస్- ఎర్రమంజిల్ **10.00am**
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ **11.00am**

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట · PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట · PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ · NOX1 జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ · ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ · PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి · PVR గలేరియా - పంజాగుట్ట · NOX1 జిఎస్‌ఎమ్ - మదీనగూడ

ఎస్2 - వరంగల్ · శ్రీదేవి - హన్మకొండ · శ్రీనివాస - కొంపల్లి · గీతా - నిజామాబాద్ · వేణుమాల్ - నిజామాబాద్ · GHR కాంప్లెక్స్ - కోదాడ · సినిమాస్ - ఆర్మూర్ · రుబీనా ఎ/సి - కామారెడ్డి · లక్ష్మీశ్రీనివాస - మహబూబాబాద్ · లక్ష్మి ఎ/సి - కోరుట్ల · శివం ఎ/సి - సిరిసిల్ల · వెంకటరామ - తల్లాడ · శ్రీరామ ఎ/సి - వనపర్తి · భువనేశ్వరి ఎ/సి - జిల్లా · శ్రీనివాస - నర్సాపూర్ · వెంకటేశ్వర ఎ/సి - కోదాడ · తిరుమల ఎ/సి - గజ్వేల్ · రామకృష్ణ 70 - నాగర్‌కర్నూల్

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50pm	NOX1 వెక్టెస్ సత్య - కవాడిగూడ 1.35pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.15pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.50pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.00am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 6.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.15pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40pm
NOX1 జిఎస్‌ఎమ్ - మదీనగూడ 4.50pm	

వెంకటరామ - వరంగల్ · PVR వేణుమాల్ - నిజామాబాద్ · వెంకటేశ్వర - మహబూబ్‌నగర్ · నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి · పూర్ణిమ - రాయచూర్ · మంజునాథ్ - సింధనూర్

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS

ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ పోస్టుపై అనిశ్చితి

వరంగల్ మెడికల్, అక్టోబరు 3: హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ ఉన్నట్లా? లేనట్లా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో ఇక్కడ సూపరింటెండెంట్‌గా పనిచేసిన విజయలక్ష్మీ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు దరఖాస్తు చేసుకోగా, డీఎంఈ సానుకూలంగా స్పందించలేదని తెలిసింది. కాగా, ఇటీవలే ఇక్కడికి ప్రొఫెసర్‌గా బదిలీపై వచ్చిన డాక్టర్ రాజేశ్వరిని ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా కొనసాగాలని డీఎంఈ ఆదేశించారు. అయితే సూపరింటెండెంట్ బాధ్యతలు తీసుకోలేనని డీఎంఈకి మొరపెట్టుకున్నట్లు తెలిసింది. డాక్టర్ విజయలక్ష్మి సెలవుపై వెళ్లడం, కొత్తగా డాక్టర్ రాజేశ్వరికి సూపరింటెండెంట్‌గా బాధ్యతలను తీసుకోవడానికి సిద్ధంగా లేకపోవడంతో జీఎంహెచ్ పాలన అస్తవ్యస్తంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నేడే బ్రహ్మాండమైన విడుదల




ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00am	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05am	ఏషియన్ రాధిక - కాప్రా 10.10am
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.40pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.00am	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.35pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.10am	సినిమాస్ - బాలానగర్ 10.30am
NOX1 జిఎస్‌ఎమ్ - మదీనగూడ 2.00pm	సినిమాస్ - చందానగర్ 1.20pm
NOX1 వెక్టెస్ సత్య - కవాడిగూడ 11.30am	లక్ష్మీకళ - మూసాపేట్ 11.30am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.20pm

ఎస్2 ఎ/సి - వరంగల్ · వేణుమాల్ - నిజామాబాద్ · పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్ · బృందావన్ - ఆర్మూర్ · రాము ఎ/సి - వనపర్తి · శ్రీనివాస - నర్సాపూర్ · భువనేశ్వరి - జిల్లా · శ్రీరమణ - నాగర్‌కర్నూల్ · శ్రీదేవి 70 - కొత్తకోట · వెంకటరమణ - జడ్చర్ల · తిరుమల - గద్వాల్ · మిరాజ్ - రాయచూర్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

నేడే బ్రహ్మాండమైన విడుదల



(150/- 100/- 50/-)

శాంతి 70ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి (175/- 110/- 50/-) 11.30,2.30,6.30,9.30	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/- 50/-) 11.15,2.15,6.15,9.15

ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30 / SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.30,6.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45	ఠాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15

ALL MULTIPLEX RATES (200/- 250/-)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.50,4.35,8.20,11.00	NOX1 అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.30,2.55,6.20,9.45	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.20,1.40,7.20,10.40
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.45,12.45,4.35,7.30,10.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,4.40,7.55,11.10	సినీటౌన్ - మియాపూర్ 11.00,7.40,10.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,4.00,7.20,10.40	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,2.15,5.30,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,3.50,7.10,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.50,1.10,4.30,7.50,11.10	మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.45,7.55,11.10	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,4.00,10.30

నేడే కేయూ కొత్త వీసీ ఎంపిక

- సెక్రటేరియెట్‌లో సెర్చ్ కమిటీ కీలక సమావేశం
- వీసీ పదవిపై గంపెడాశలతో ఆశావహులు
- హైదరాబాద్‌లోనే తిష్ఠ వేసి గాడ్ ఫాదర్ల చుట్టూ ప్రదక్షిణలు

కేయూ క్యాంపస్, అక్టోబరు 3: కాకతీయ యూనివర్సిటీకి కొత్త వైస్ చాన్స్‌లర్ ఎంపిక ప్రక్రియ తుది ఘట్టానికి చేరింది. ఈనెల 4న శుక్రవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో సెర్చ్ కమిటీ సమావేశం కానుంది. గతంలో వెలువరించిన నోటిఫికేషన్ మేరకు కేయూ వీసీ పదవి కోసం వర్సిటీలో పనిచేస్తూ 10 ఏళ్ల సర్వీసు పూర్తయిన ప్రొఫెసర్లు, రిటైర్డు ప్రొఫెసర్లతో పాటు ఇతర వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో సరైన అర్హతలు, సామాజిక సమీకరణాలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు అనుభవజ్ఞులైన ముగ్గురిని వీసీ పదవికి సెర్చ్ కమిటీ తుది ఎంపిక చేస్తోంది. కేయూ వీసీ పదవికి సెర్చ్ కమిటీ సభ్యులు వచ్చిన దరఖాస్తుల్లోంచి ముగ్గురిని అర్హతల మేరకు ఎంపిక చేస్తారు. తుది ఎంపికలో ఖరారైన ముగ్గురి పేర్లను సీల్డ్ కవర్‌లో రాష్ట్ర గవర్నర్‌కు అందజేస్తారు. గవర్నర్ సీఎం ఆమోదంతో సీల్డ్ కవర్‌లోని ముగ్గురిలో ఒక్కరిని వీసీగా ప్రకటిస్తారు. అన్ని అనుకున్నట్లు జరిగితే వారం, పది రోజుల్లో వర్సిటీకి కొత్త వీసీ బాధ్యతలు చేపట్టనున్నారు.

గంపెడాశతో ప్రొఫెసర్లు

కేయూ వీసీ పోస్టుపై గంపెడాశతో ఎందరో అర్హులైన ప్రొఫెసర్లు ఎదురు చూస్తున్నారు. తమకు తెలిసిన మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు తమ సామాజిక వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులతో ఇప్పటికే పైరవీలకు దిగారు. గతంలో వర్సిటీలో నిర్వహించిన పదవులు, ఇతర అనుభవాలతో పాటు, సామాజిక, రాజకీయ అర్హతలను విన్నవిస్తూ మచ్చిక చేసుకుంటున్నారు. తమకు దగ్గరైన గాడ్‌ఫాదర్ల చుట్టూ తిరుగుతూ ముమ్మరంగా పైరవీలు చేసుకుంటున్నారు. సర్వీసులో ఉన్న వారితో పాటు రిటైర్డు ప్రొఫెసర్లు ఈ దఫా వీసీ పదవికి తీవ్రంగా పోటీ పడుతున్నారు.

ఎస్సీ లేదా ఓసీలకు అవకాశం

కేయూకు ఈ దఫా వచ్చే వీసీ ఎస్సీ లేదా ఓసీ వర్గాలకు చెందిన వారే వస్తారని అంచనా వేస్తున్నారు. గతంలో బీసీ వర్గానికి చెందిన ప్రొఫెసర్ తాటికొండ రమేశ్‌కు బీఆర్‌ఎస్ ప్రభుత్వం వీసీగా అవకాశం కల్పించింది. అంతకుముందు రెండు దఫాలుగా ఎస్సీ సామాజికవర్గాలకు చెందిన ప్రొఫెసర్ బి.వెంకటరత్నం, ప్రొఫెసర్ ఆర్.సాయన్నలకు అవకాశం కల్పించింది. ఈ దఫా మళ్లీ ఎస్సీకి అవకాశం ఇస్తారా..? ఓసీ వర్గాలకు ఇస్తారా ? అనే అంశంలో సందిగ్ధత నడుస్తోంది. ఓసీ వర్గాల నుంచి ప్రొఫెసర్ వి.గోపాల్‌రెడ్డి వైఎస్‌ఆర్ హయాంలో వీసీగా సేవలందించారు. అయితే రాష్ట్రంలోని 10 వర్సిటీల్లో సామాజిక సమీకరణాలు కలిసి రాకపోతే తప్పనిసరి పరిస్థితుల్లో కేయూ వీసీ పదవి బీసీలకు వచ్చే అవకాశం వుంది.

సమర్థులకు అవకాశం వచ్చేనా ?

కేయూ వీసీ ఈ దఫానైనా సమర్థవంతులైన వారికి తగ్గుతుందా ? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గత వీసీ పాలనలో వర్సిటీ అభాసుపాలైంది. అదే క్రమంలో వర్సిటీ చరిత్రలో ఎప్పుడూ లేనంతగా మాజీ వీసీ తాటికొండ రమేశ్ అపఖ్యాతి పాలయ్యారు. విజిలెన్స్ విచారణలు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సందర్భంలో కేయూ సమర్థవంతులైన వారే వీసీగా రావాలని వర్సిటీ అధ్యాపక వర్గాలు భావిస్తున్నాయి. వర్సిటీలో పరిపాలన, బోధన, బోధనేతర సమస్యలతో పాటు సంస్థాగతమైన అనేక ఇబ్బందులున్నాయి. రీసెర్చ్‌తో పాటు క్లాస్‌వర్క్‌లోనూ వెనుకబడింది. వీటన్నింటినీ అధిగమించాలంటే సమర్థవంతులైన వీసీ రావాలనే భావన విద్యావేత్తల్లో నెలకొంది.

సెర్చ్ కమిటీ

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారితో పాటు మరో ఇద్దరు సభ్యులతో సెర్చ్ కమిటీని నియమించారు. కేయూ సెర్చ్ కమిటీలో జమ్మూ కశ్మీర్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ సంజీవ్ జైన్, వర్సిటీ పాలక మండలి నామినీ జేఎన్‌టీయూ ప్రొఫెసర్ ఎ.దామోదర్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారిలు సభ్యులుగా ఎంపికయ్యారు.

పీహెచ్‌డీ సీట్ల కోసం ఆందోళనలు

- సెల్ టవర్ ఎక్కి విద్యార్థుల నిరసన
- సర్ది చెప్పిన రిజిస్ట్రార్ మల్లారెడ్డి, డీన్లు, అధికారులు


సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

కేయూ క్యాంపస్, అక్టోబరు 3: కేయూలో పీహెచ్‌డీ సీట్ల అడ్మిషన్లలో న్యాయం చేయాలని కోరుతూ గురువారం విద్యార్థులు నిరసన, ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలంటూ ఏకంగా వర్సిటీ పరిపాలన భవనంలో పురుగుల మందుల డబ్బాలను పట్టుకుని హల్‌చల్ చేశారు. అలాగే వర్సిటీలోని సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి దిగడంతో కొద్దిసేపు వర్సిటీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వర్సి టీ పీహెచ్‌డీ కేటగిరి-2 అడ్మిషన్లలో తమకు న్యా యం చేయాలని అనేక దఫాలుగా జిల్లా మం త్రులు, కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అయితే రిజిస్ట్రా ర్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి పీహెచ్‌డీ కేటగిరి-2 అడ్మిషన్ల విషయంలో తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపించారు. దీంతో తమకు అడ్మిష న్లలో అన్యాయం జరుగుతోందని ఆరోపిం చారు. గతంలో పీహెచ్‌డీ సీట్ల కోసం తాము ఆందోళనలు చేశామని, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామన్నారు. సీఎం రేవం త్‌రెడ్డి, ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణలు కల్పించుకుని పీహెచ్‌డీ అశావహులైన మిగతా విద్యార్థులకు న్యాయం చేయాలని రిజిస్ట్రార్‌కు అప్పగిస్తే పట్టించుకోకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

విద్యార్థులను మానసికంగా వేదిస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. తమకు న్యాయం చేయకుంటే ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయం తెలుసుకున్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి, సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్, ఈసీ మెంబర్ ప్రొఫెసర్ బి. సురేశ్‌లాల్, డాక్టర్ చిర్ర రాజులు ఆందోళన చేస్తున్న విద్యార్థుల వద్దకు వచ్చి సముదాయించారు. న్యాయం చేస్తామని హామీ ఇవ్వ గా, శాంతించి సెల్ టవర్ దిగారు. ఈ నిరసన ఆందోళనల్లో పీహెచ్‌డీ అశావహులైన మంద నరేశ్, బొట్ల మనోహర్, బందిగ రాకేశ్, తిరుపతి నాయక్, సోరుపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

బాలత్రిపుర సుందరిగా భద్రకాళి

- దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు షురూ
- అమ్మవారికి బంగారు కిరీటం అలంకరణ

వరంగల్ కల్చరల్, అక్టోబరు 3: స్వయంభూగా కొలువుదీరిన ఓరుగల్లులోని చరిత్రాత్మకమైన భద్రకాళి అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం అట్టహాసంగం ఆరంభమయ్యాయి. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొలిరోజు శైలిపుత్రి క్రమంలో అమ్మవారిని బాలత్రిపుర సుందరీగా అలంకరించారు. ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో నిత్య, గణపతి, గురుపూజలతో పాటు సుగంధ పరిమళ పూర్ణాభిషేకం, నవరాత్రి వ్రతం ఆరంభం, ధ్వజారోహణం, కలశస్థాపన చేశారు. వీటితో పాటు చండీహోమం, వేద పారాయణం, లక్ష్మీనారాయణ, వనదుర్గా, దేవీ భాగవతం, సుందర కాండ, శ్రీమద్భాగవతం పారాయణాలు, విశేషపూజలు, మహా పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం బహూకరించిన బంగారు కిరీటాన్ని బ్యాంకు నుంచి తీసుకొచ్చి అలంకరించారు. ఉదయం అమ్మవారు వృషభ వాహనంపై ఊరేగగా సాయంత్రం 7 గంటలకు యోగా నిద్రాక్రమంలో మృగజింక వాహనంపై అమ్మవారు ఊరేగారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు అమ్మవారిని దర్శిం చుకున్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ ఈవో శేషు భారతి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ అద్దంకి విజయ్‌కుమార్, కూచన హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

హీరో గ్లామర్ ఓజీ ఆవిష్కరణ


హీరో గ్లామర్ ఓజీని ఆవిష్కరిస్తున్న చందుపట్ల సత్యపాల్‌రెడ్డి

బాలసముద్రం, అక్టోబరు 3: హనుమకొండ శ్రీ వైష్ణవి ఆటోమొబైల్స్ షోరూమ్‌లో హీరో గ్లామర్ ఓజీ (ఒరిజినల్)వాహనాన్ని గురువారం షోరూమ్ అధినేత చందుపట్ల సత్యపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన వాహనం ప్రత్యేకతలు గురించి తెలియజేశారు. గ్లామర్ ఓజీ 125 సీసీ హెచ్చు సింబల్ ఎల్‌ఈడీ ప్రొజెక్టర్, హెడ్ ల్యాంప్, ఫుల్లీ డిజిటల్ స్పీడ్ మోటార్స్, ఇండికేట్స్, ఇండికేటర్ హాజార్డ్ స్విచ్, అలాగే సెల్ఫ్ స్టార్ట్ ఇంజన్, కట్ ఆఫ్ స్విచ్ ఈ వాహన ప్రతేకతలని తెలిపారు.

లీటర్‌కు మైలేజీ 65 కిలోమీటర్లు వస్తుందన్నారు. ఈ పండుగకు రెగ్యులర్ గ్లామర్ వాహనాలకు 3000 నుంచి 5000 వరకు నగదు బెనిఫిట్స్ ఇస్తున్నామన్నారు. వినియోగదారులు ఈ ఆఫర్లను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మధు, సర్వీసు మేనేజర్ జబ్బార్, ఫైనాన్షియర్స్, ఇన్సూరెన్స్ మేనేజర్స్ కన్నమర్లు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నైపుణ్యత పెంపొందించుకోవాలి

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ టౌన్, అక్టోబరు 3: పోలీసు అధికారులు విధుల్లో రాణించాలంటే వృత్తిలో నైపుణ్యత సాధించాలని సీపీ అంబర్ కిషోర్ ఝా సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆవరణలో గురువారం జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసులు వృత్తి నైపుణ్యత పెంపొందించుకోవడం ద్వారా నేరస్థులను త్వరితగతిన పట్టుకోవడంతో పాటు ప్రజలకు సత్వరమే న్యాయం అందించగలరన్నారు. కాగా, ఈ మీట్‌లో అధికారులు, సిబ్బంది నిరంతరం విధి నిర్వహణలో చేపట్టే ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాడ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫొటో, వీడియోగ్రఫీ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నామన్నారు. ఈ పోటీల్లో విభాగాల వారీగా ప్రతిభ చూపిన ఇద్దరిని ఎంపిక చేసి ఈ నెలలో హైదరాబాద్‌లో నిర్వహించే ప్రథమ పోలీస్ డ్యూటీ మీట్‌కు పంపిస్తామన్నారు. ఈ మీట్‌లో జోనల్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం పోలీసులు పాల్గొన్నారు.

సందడిగా జిల్లా స్థాయి ఎంపిక పోటీలు


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో నిర్వాహకులు

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబరు 3: జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని డీఎస్‌ఏ బాక్సింగ్ హాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు సందడిగా గురువారం ప్రారంభమయ్యాయి. జూనియర్స్, సబ్ జూనియర్స్ బాలబాలికల విభాగంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో 40మంది క్రీడాకారులు పాల్గొన్నారని ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.రాజేందర్ తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి క్రీడాకారులను ఈనెల 5, 6 తేదీలలో హైదరాబాద్ షేక్‌పేటలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని బాక్సింగ్‌హాల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, సభ్యులు గిరిధర్, రఘు, కృష్ణమూర్తి, సీని యర్ బాక్సర్లు రెబాన్, దివ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపు పోలీసు వాహనాల పాత విడిభాగాల వేలం

హనుమకొండ టౌన్, అక్టోబరు 3: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు వాహనాల పాత విడిభాగాలను శనివారం వేలం వేయనున్నట్లు సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రిపేర్ చేయబడిన బ్యాటరీలు, టైర్లు, విడిభాగాలను వేలంలో అందుబా టులో ఉంచుతామని, ఆసక్తి గల వ్యక్తులు శనివారం ఉదయం 10 గంటలకు కమిషరేట్ కార్యాలయంలోని మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ (యంటీవో)లో సంప్రదించాలన్నారు.

రూ.10 లక్షల గుట్కాల పట్టివేత

హనుమకొండ టౌన్, అక్టోబరు 3: హనుమకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిషేధిత గుట్కాలను పెద్ద మొత్తంలో నిల్వ చేసి గుట్టుగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న వ్యక్తుల నుంచి రూ.10లక్షల విలువ చేసే గుట్కాలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం రాత్రి సీజ్ చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీసుల కథనం ప్రకారం.. హనుమకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుట్కా విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే పక్కా సమాచారం మేరకు కుమార్‌పల్లి మార్కెట్‌లోని లక్ష్మీ జనరల్ స్టోర్ నిర్వహకుడు రాజ్‌పురోహిత్ నుంచి రూ. 6,04,800 విలువ చేసే వివిధ నిషేధిత గుట్కాలు, శివమ్ జనరల్ స్టోర్స్ నిర్వాహకుడు కిరణ్ నుంచి రూ.3,58,300 విలువ చేసే గుట్కాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు.

ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో..

హనుమకొండ టౌన్ : ఏనుమాముల పీఎస్ పరిధిలో కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం భారీ మొత్తంలో గుట్కాలను పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ కథనం ప్రకారం.. పక్కా సమాచారం మేరకు గురువారం వరంగల్ ఎన్టీఆర్ నగర్‌లో హుజూరాబాద్ మండలం ఇప్పల్ నర్సింగపూర్‌కు చెందిన గుట్కా సరఫరాదారుడు రావి శ్రీధర్, స్థానికుడైన పాన్‌షాపు నిర్వాహకుడు గుండ క్రిష్ణల నుంచి రూ.8,91,100 విలువ చేసే గుట్కాలను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

కొనసాగుతున్న డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన


వరంగల్ జిల్లా అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న అధికారులు

వరంగల్ ఎడ్యుకేషన్, అక్టోబరు 3: డీఎస్సీ-2024లో అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కొనసాగుతోంది. ఈ నెల 5 వరకు ఈ పరిశీలన కొనసాగనుంది. గురువారం నిర్వహించిన సర్టిఫికెట్ల పరిశీలనలో వరంగల్ జిల్లాలో ఎస్జీటీలకు సంబంధించిన 372మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలనను పూర్తిచేసినట్లు డీఈవో ఎం.జ్ఞానేశ్వర్ తెలిపారు. స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించిన 10అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలన పూర్తి చేశామన్నారు.

మొత్తం 382 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయ్యింది. ఇక హనుమకొండ జిల్లాలో మొత్తం 233 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయినట్లు డీఈవో డి.వాసంతి తెలిపారు. కాగా, రాష్ట్ర పరిశీలకురాలు జేడీ విజయలక్ష్మి ప్రభుత్వ డైట్ కళాశాల, సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పరిశీలన కేంద్రాలను సందర్శించారు. సర్టిఫికెట్ల పరిశీలన తీరును ఆమె డీఈవోలను అడిగి తెలుసుకుని సమీక్షించారు.

సెమీ ఫైనల్స్‌కు చేరిన కరీంనగర్, ఖమ్మం జిల్లా జట్లు

కొనసాగుతున్న అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు


98 బాల్స్‌లో 137 పరుగులు సాధించిన విక్రాంత్

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబరు 3: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) సహకారంతో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో కొన్నిరోజులుగా నిర్వహిస్తున్న అండర్-19 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. పూల్ బీలోని ఖమ్మం - నిజామాబాద్ జట్ల మధ్య గురువారం కోమటిపల్లి క్రీడామైదానంలో నిర్వహించిన కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటిం గ్ ఎంచుకున్న నిజామాబాద్ జిల్లా జట్టు నిర్ణీత 45 ఓవర్లను ఎదుర్కొని 207భారీ స్కోరును సాధిం చింది. నిజామాబాద్ జట్టు ఓపెనర్ ప్రతాప్ 48పరుగులు చేయగా, మరో బ్యాట్స్‌మెన్ విక్రాంత్ రెడ్డి 98 బంతులను ఎదుర్కొని 11 బౌండరీలు, 11 సిక్సర్లతో 137 పరుగులు జట్టుకు అందించి భారీ పరుగుల విజయ లక్ష్యన్ని ఖమ్మం జట్టు ముందుం చాడు. కాగా, 208 పరుగుల భారీ లక్ష్య సాధనలో బ్యాటింగ్ బరిలోకి దిగిన ఖమ్మం జట్టు బ్యాట్స్‌మెన్లు దివిన్ 75 పరుగులు, రత్న ఆర్యన్‌ల 45 పరుగులతో రాణించారు. ఇదే జట్టులోని బౌలర్ ధృవతేజా 4వికెట్లు తీసి ప్రత్యర్థి నిజామాబాద్ జట్టు పరుగులను కట్టడి చేయడంతో పాటు 8వ డౌన్ బ్యాటింగ్ బరిలోకి దిగి 26 పరుగుల పార్ట్‌నర్‌షిప్‌తో తమ జట్టు విజయంలో కీలక భూమిక పోషించి ఖమ్మం జట్టు సెమీస్ చేరడంతో కీలక భూమిక పోషించాడు. అదేవిధంగా పూల్ బీలోని ఆదిలాబాద్ - కరీంనగర్ జట్ల మధ్య వరంగల్‌లోని మొగిలిచర్ల క్రిడా మైదానంలో నిర్వహించిన పోరులో 63పరుగుల భారీ తేడాతో ఆదిలాబాద్ జట్టుపై కరీంనగర్ జట్టు విజయం సాధించింది.

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కరీంనగర్ జట్టు నిర్ణీత 50ఓవర్లకు గాను 46.3 ఓవర్లను ఎదుర్కొని 165 గౌరవప్రదమైన పరుగులు సాధించి ఆలౌట్ కాగా, ఇదే జట్టుకు చెందిన బ్యాట్స్‌మెన్ విఘ్నన్ 59పరుగులతో రాణించాడు. తదుపరి 166 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన ఆదిలాబాద్ జట్టు కేవలం 32. 3ఓవర్లను ఎదుర్కొని 102 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. దీంతో 63 పరుగుల తేడాతో ఆదిలాబాద్ జట్టుపై కరీంనగర్ జిల్లా జట్టు విజయకేతనం ఎగరవేసి సెమీ ఫైనల్‌కు చేరింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు మట్టెడకుమార్ బండారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

దండకారణ్యంలో ఏం జరుగుతోంది ?

- కోయవీరాపురం అడవుల్లో మావోయిస్టులు సమావేశం!
- చర్చనీయాంశంగా మారిన మావోయిస్టుల రాక
- పోలీసుల ఆరా

వాజేడు, అక్టోబరు 3: దండకారణ్యం నివురుగప్పిన నిప్పులా ఉంది. ఛత్తీస్‌గఢ్ అడవుల నుంచి మావోయిస్టులు తెలంగాణలోకి ప్రవేశించినట్టు ప్రచారం జరుగుతోంది. మండలంలోని కోయవీరాపురం అడవుల్లో నాలుగు రోజుల క్రితం మావోయిస్టులు సమావేశమైనట్టు సమాచారం. గ్రామంలోకి సాయుధులైన మావోయిస్టులు అర్ధరాత్రి వేళ ప్రవేశించి సమావేశం నిర్వహించినట్టు తెలుస్తోంది. ఇటీవల జరిగిన వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు కోయవీరాపురంలో భేటీ అయి తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేసినట్టు తెలుస్తోంది. ఓ వైపు డీజీపీ తెలంగాణలో మావోయిస్టులు లేరని ప్రకటనలు చేస్తున్న క్రమంలో ఏజెన్సీ మండలమైన వాజేడులో మావోయిస్టులు ఈ సమావేశం నిర్వహించారనే విషయం సంచలనంగా మారింది. మావోయిస్టులు తమ పార్టీ కార్యకలాపాలను చాపకింద నీరులా నిర్వహిస్తున్నట్టు తెలుస్తుండగా ప్రశాంతంగా ఉన్న వాజేడు మండల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

కొన్నేళ్లుగా వాజేడులో మావోయిస్టుల కార్యకలాపాలు స్తబ్దుగా ఉన్న నేపథ్యంలో తాజా సంఘటన టార్గెట్‌గా ఉన్న నేతలను కలవరపెడుతోంది. ముఖ్యంగా అధికార, ప్రతిపక్ష రాజకీయ నాయకుల్లో ఆందోళన నెలకొన్నట్టు సమాచారం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం, జిల్లాలోని వెంకటాపురం(నూగూరు) సరిహద్దు అడవుల్లో మావోయిస్టుల కార్యకలాపాలు అధికంగా ఉంటాయి. ప్రస్తుతం వాజేడు మండలంలో మావోయిస్టులు సమావేశం నిర్వహించడంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. దండకారణ్యంలో ఏం జరుగుతుందోనని సరిహద్దు గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

పోలీసుల అదుపులో గిరిజనులు ?

కోయవీరాపురం అడవుల్లో మావోయిస్టులు సమావేశం నిర్వహించారనే అంశంపై పోలీసులు కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టుల సమావేశం ఆలస్యంగా పోలీసుల చెవిన పడడంతో తమకు ఉన్న నిఘా వ్యవస్థతో వివరాలు సేకరిస్తున్నట్టు సమాచారం. కోయవీరాపురానికి చెందిన ఓ 10 మంది గిరిజనులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలుస్తోంది. మావోయిస్టుల సమావేశంలో పాల్గొన్నారా..? లేదా సహకరించారా ? అని ఆరా తీస్తున్నట్లు సమాచారం. సీఐతో పాటు పలువురు ఎస్సైలు ఈ కీలక ఘటనపై వివరాలు సేకరించే పనిలో ఉన్నట్లు తెలిసింది. మావోయిస్టులు, పోలీ సుల మధ్య అమాయక గిరిజనులు నలుగుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతుండగా మావోయిస్టుల సమావేశంపై ఇప్పటి వరకు పోలీసు వర్గాలు అధికారి కంగా ధ్రువీకరించలేదు.



ఆంధ్రజ్యోతి WARANGAL CITY 8

వరంగల్ సిటీ

● వరంగల్ ● ఖిలావరంగల్

శుక్రవారం 4 అక్టోబరు 2024

వంటగ్యాస్ లీకేజీ.. తప్పిన ముప్పు

శంభునిపేట, అక్టోబరు 3 : వంటగ్యాస్ లీకైన ఘటనలో స్థానికులు అప్రమత్తం అవ్వటంతో ముప్పు తప్పింది. స్థానికుల వివరాల ప్రకారం.. 41వ డివిజన్ శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన మడూరి కిరణ్ ఇంట్లో గురువారం ఎల్పీజీ గ్యాస్ పైప్ లీకేజీ అవ్వటంతో మంటలు ఎగిసిపడ్డాయి. కిరణ్ భార్య ఇంట్లోని వరండాలో ఉండగా ఒక్కసారిగా వంట గదిలో మంటలు లేవటంతో భయంతో బయటకు పరుగులు తీసింది. స్థానికులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. బక్కెట్లతో వాటర్ పోయటంతోపాటు సిలిండర్‌పై తడిపిన తట్టు సంచులను వేసి మంటలను ఆర్పివేశారు. అంతకు ముందే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా మట్టెవాడ ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో సంఘటనా స్థలానికి వచ్చారు. అప్పటికే మంటలు ఆర్పివేయటంతో ఫైర్ సిబ్బంది వంట గదిని పరిశీలించారు. సుమారు రూ. 15 వేల వరకు వంట సామగ్రి పనికిరాకుండా పోయినట్లు కిరణ్ తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వినయ్‌భాస్కర్, నన్నపునేని నరేందర్

మంత్రి కొండా సురేఖవి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

● సాటి మహిళలపై ఇంగిత జ్ఞానం లేకుండా విమర్శలు

● కేటీఆర్‌కు తక్షణమే క్షమాపణ చెప్పాలి..

● మాజీ ఎమ్మెల్యేలు వినయభాస్కర్, నరేందర్

బాలసముద్రం, అక్టోబరు 3: సాటి మహిళలపై ఇంగిత జ్ఞానం లేకుండా ఆరోపణలు చేసేంత అహంకారం మంత్రి కొండా సురేఖకు పనికిరాదని, బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తే సహించేదిలేదని మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, నన్నపునేని నరేందర్‌లు హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలపై హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం వారు విలేఖరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తొలుత వినయభాస్కర్ మాట్లాడుతూ.. మంత్రి కొండా సురేఖ వ్యక్తిగత విమర్శలు, ఎదురుదాడులు చేయడం సరి కాదని, దమ్ము, ధైర్యం ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలని హితవు పలికారు. జిల్లా ప్రజల సమస్యలు, తన శాఖ సమస్యలను పట్టించుకోకుండా బీఆర్ఎస్ నాయకులపై, మహిళలపై ఇష్టానుసారంగా మాట్లాడితే మహిళలు కొండా సురేఖపై తిరగబడతారన్నారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తే భయపడేవారు ఎవరూ లేరని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా నోరు జారితే సవరించుకోవాలన్నారు. కేటీఆర్‌కు సురేఖ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.. ఉన్నత స్థాయిలో ఉన్న కొండా సురేఖ కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉంటారా.. లేకుంటే క్షమాపణ చెబుతారా తేల్చుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులపై రాళ్లు రువ్విన సురేఖను.. 2014 ఎన్నికల్లో ఉద్యమకారులను కాదని ఎమ్మెల్యే చేసిన కేటీఆర్‌ను విమర్శించడాన్ని చూస్తుంటే సురేఖకు విలువలు లేవని తెలుస్తోందన్నారు. మంత్రి కొండా సురేఖ ప్రజలకు అందుబాటులో ఉండరని, మంత్రిగా జిల్లాకు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కొండా సురేఖ పద్ధతి మార్చుకోకుంటే బీఆర్ఎస్ పార్టీ మహిళా కార్యకర్తలే పోరాటాలు చేస్తారని హెచ్చరించారు. ఇప్పటికిప్పుడు తూర్పు నియోజకవర్గంలో ఎన్నికలు జరిగితే ప్రజలే తేలుస్తారని అన్నారు. ఈ సమావేశంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, కుడా మాజీ ఛైర్మన్ మర్రి యాదవరెడ్డి, నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు, పులి రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నవసమాజ నిర్మాణమే ప్రభుత్వం లక్ష్యం

అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

ఉర్సు రంగసముద్రం చెరువులో చేప పిల్లల పంపిణీ

కరీమాబాద్, అక్టోబరు 3: నవసమాజ నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో నగరంలోని 40వ డివిజన్‌లో గల ఉర్సు రంగసముద్రం చెరువులో సబ్సిడీ చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారద, మత్స్య శాఖ అధికారులతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈమేరకు చెరువులో చేపపిల్లలను వదిలారారు. మంత్రి మాట్లాడుతూ మత్స్య కార్మికుల జీవితాల్లో వెలుగు నింపాలని, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పూర్తి సబ్సిడీపై చేపపిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా వరంగల్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో చేతి వృత్తులను ప్రోత్సహించేలా పలు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఆయా కులాలకు చెందిన వారు కులవృత్తులనే కాకుండా ఇతర వృత్తులను చేసేందుకు ఆసక్తి కనబరుస్తుంటారని, అలాంటి వారికి కూడా ప్రభుత్వం తరపున చేయూతను అందిస్తామన్నారు.

కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ చెరువుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులను వినియోగించుకోవాలని సూచించారు. చెరువుల తవ్వకాలు, చెరువుల పునరుద్ధరణ, తదితర అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వ నిధులను వినియోగించుకొని అభివృద్ధి బాటలో పయనించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, నాయకులు చింతాకుల సునిల్, నారగోని స్వప్న మురళీ గౌడ్, గడ్డం యుగేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కేడల పద్మ జనార్ధన్, నాగపూరి సంజయ్, మేడిది మధుసూదన్, గోనే రాంప్రసాద్, పాల్గొన్నారు.



ఉర్సు చెరువులో చేప పిల్లలను వదులుతున్న మంత్రి సురేఖ, కలెక్టర్, తదితరులు

ఉత్సవ పనులు వేగవంతం చేయండి: మంత్రి

కాశిబుగ్గ, అక్టోబరు 3: సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ సంబంధిత అధికారులను ఫోన్లో ఆదేశించారు. కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి సభ్యులు గురువారం మంత్రిని కలిసి ఉత్సవ ఏర్పాట్లపై చర్చించారు. పద్మనగర్ వైపు గల చిన్నవడ్డెపల్లి చెరువు ప్రాంతంలో సద్దుల బతుకమ్మ, రావణాసుర వధ కార్యక్రమాలను నిర్వహించడానికి సహకరిస్తానని మంత్రి స్పష్టం చేశారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పనుల్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు దూపం సంపత్, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, కన్వీనర్ బయ్య స్వామి, కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, శ్రీనివాస్, గుల్లపల్లి రాజ్‌కుమార్, దాసరి రాజేష్, వేముల నాగరాజు, ఓంప్రకాష్, థామస్, కూచన రవీందర్, యాదగిరి, చంద్రశేఖర్, రంజిత్ మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

● ప్రత్యేక ప్రణాళిక ద్వారా పురాతన ఆలయాల అభివృద్ధికి పాటుపడుతున్నామని మంత్రి సురేఖ అన్నారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలను మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సత్యశారదతో కలిసి మంత్రి కొండా సురేఖ గురువారం ప్రారంభించారు. నర్సంపేటరోడ్డులోని శ్రీ కనకదుర్గ మాత దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పురాతన ఆలయాల అభివృద్ధిలో భాగంగా కాకతీయులు నిర్మించిన దేవాలయాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. దేవాలయం కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రావు, అసిస్టెంట్ కమిషనర్ సునీత, కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, దేవాలయ కమిటీ సభ్యులు ఎస్.వెంకటేశ్వర్లు, సురేష్ కుమార్, సరోజన, వేణు, వెంకటేశ్వర్‌రావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఈవో, కార్పొరేటర్‌లపై చర్యలు తీసుకోండి

గిర్మాజీపేట, అక్టోబరు 3 : వరంగల్ నగరంలోని శ్రీగోవిందరాజస్వామి దేవాలయం, ఉప ఆలయం కాలభైరవ ఆలయంలో దశాబ్దలుగా అర్చకులుగా పనిచేస్తున్న తమ విధులను అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్న స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్, ఆలయ ఈవో రత్నాకర్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, అర్చకులు వరయోగుల మురళీకృష్ణ, వరయోగుల ప్రసాద్‌లు దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేశారు. గురువారం నర్సంపేట రోడ్డులోని కనకదుర్గ దేవినవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రిని కలిసి ఈవో, కార్పొరేటర్‌లు తమను బెదిరిస్తూ, దేవాలయాల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు.

ఉపఆలయం కాలభైరవ ఆలయంలో బుధవారం విధులు నిర్వర్తిస్తున్న తనను కార్పొ రేటర్, ఆయన సోదరుడు చింతాకుల సునీల్‌కు మార్ అనుచరులతో కలిసి కొట్టారని మురళీకృష్ణ స్వామి రోదిస్తూ మంత్రికి మొరపెట్టుకున్నారు. ఈవో రత్నాకర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి ఇంతేజార్ గంజ్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే కార్పొరేట ర్‌కు వత్తాసు పలుకుతే ఈవో తమపైనే పోలీసు లకు ఫిర్యాదు చేశాడని వాపోయారు. ప్రధాన అర్చకులుగా పనిచేస్తున్న తనను కూడా కార్పొరే టర్ బెదిరిస్తూ దేవాలయంలో విధులు నిర్వర్తించకుండా అడ్డుకుంటూ, ఆయనకు అనుకూలమైన వారిని అర్చకులుగా పూజలు చేయిస్తున్నారని శ్రీనివాసస్వామి మంత్రికి వివరించారు.

మంత్రి కొండా సురేఖ దిష్టి బొమ్మ దహనం

మట్టెవాడ, అక్టోబరు 3: అక్కినేని నాగార్జున కుటుంబంపై రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాలయ శాఖ మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం అక్కినేని అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సదాంత్ మాట్లాడుతూ.. మంత్రి సురేఖ అక్కినేని నాగార్జున కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు వారి కుటుంబ విషయాలను ప్రస్తావించడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. అక్కినేని నాగార్జున కుటుంబానికి మంత్రి సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకపోతే దశల వారీగా ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాగచైతన్య ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు మున్నా, మార్త కిరణ్, ఎమ్డీ జావీద్, బొల్లం శ్రీధర్, కుసుముల్ల రాజు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం చేసిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

మట్టెవాడ: మంత్రి సురేఖ దిష్టిబొమ్మను దహనం చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ అన్నారు. గురువారం సాయంత్రం ఈ మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మట్టెవాడ సీఐ తుమ్మ గోపికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మంత్రి సురేఖ ప్రతిష్టను దెబ్బతీసేందుకు వరంగల్ పాపయ్యపేట్ చమన్ చౌరస్తాలో దిష్టిబొమ్మను దహనం చేసిన వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్, చిట్టిమల్ల రమేష్, పుష్ప, నారగోని స్వప్నగౌడ్, నీరజ, కె.పూర్ణ, రజిత, లక్ష్మీ, రమాదేవి పాల్గొన్నారు.



కొండా సురేఖ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న అక్కినేని అభిమానులు

యథావిధిగా రైళ్ల హాల్టింగ్

వరంగల్ మీదుగా కొనసాగుతున్న సర్వీసులు

గిర్మాజీపేట, అక్టోబరు 3: విజయవాడ -సికింద్రాబాద్ వయా వరంగల్ మీదుగా రాకపోకలు సాగిస్తున్న అన్ని రైళ్లు యథావిధిగా వరంగల్ రైల్వేస్టేషన్‌లో ఆగుతున్నాయి. వరంగల్- కాజీపేట ఎఫ్ క్యాబిన్-హసన్‌పర్తి మధ్య జరుగుతున్న మూడో లైన్ పనుల కారణంగా 39రైళ్లకు గతనెల 25 నుంచి 29వరకు వరంగల్ రైల్వే స్టేషన్‌లోని స్టాప్‌ను తాత్కాలికంగా ఎత్తివేసిన విషయం విదితమే.

ఆ గడువు ముగియడంతో గతంలో మాదిరిగా అన్ని రైళ్లకు వరంగల్ రైల్వేస్టేషన్‌లో హాల్టింగ్ ఉంది. విజయవాడ -సికింద్రాబాద్ మార్గంలో వరంగల్ మీదుగా నడుస్తున్న కృష్ణా, ఇంటర్ సిటీ, గోదావరి,సింహపురి, గౌతమి, మచిలీపట్నం, చార్మినార్, మణుగూరు, సాయిషిర్డినగర్, కరీంనగర్ తిరుపతి, కోణార్క్, శాలిమార్, నాగర్‌సోల్, మహబూబ్‌నగర్ విశాఖపట్టణం ఎక్స్‌ప్రెస్ రైళ్లు, విశాఖపట్టణం-సికింద్రాబాద్ గరీబ్‌రథ్, వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, విశాఖపట్టణం -న్యూఢిల్లీ ఏపీ ఎసీ తదితర అన్ని రైళ్లు ఎప్పటిమాదిరిగానే ఈ నెల ఒకటి నుంచి వరంగల్‌లో ఆగుతున్నాయి. ఇక గోల్కొండ సర్వీసును ప్రస్తుతం రద్దు చేయగా ఏడో తేదీ నుంచి పునరుద్ధరిం చనున్నారు.

యశ్వంతపూర్-నిజాముద్దీన్ దారిమళ్లింపు

యశ్వంతపూర్ -నిజాముద్దీన్ -యశ్వంతపూర్ రైళ్లు ఈనెల 7వరకు కాచిగూడ-నిజామాబాద్, ముద్ఖెడ్-పింపల్ కుటి-నాగపూర్ మీదుగా నడువనున్నాయి. అయితే ఈ మార్గంలో ఈ రైళ్లకు ఈనెల 7 వరకు బల్లార్ష స్టేషన్ స్టాప్‌ను తాత్కాలికంగా ఎత్తివేశారు. ఈ రైళ్లు ఈనెల 7 వరకు కాచిగూడ-కాజీపేట-బల్లార్ష-నాగపూర్ మార్గంలో నడువవని రైల్వే అధికారులు తెలిపారు.

ఉర్సు రంగలీలా మైదానాన్ని పరిశీలించిన అధికారులు



ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి మైదానాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కరీమాబాద్, అక్టోబరు 3: సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల విషయమై గురువారం పలు శాఖల అధికారులు దసరా ఉత్సవ కమిటీ సభ్యులతో ఉర్సు గుట్ట రంగలీలా మైదానాన్ని పరిశీలించారు. వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు, సివిల్ వర్క్స్, ఎలక్ట్రికల్ ఈఈ మహేందర్, డిప్యూటీ ఈఈ సారంగం, రాజ్‌కుమార్, ఏఈఈలు ముజమ్మిల్, నరేష్ మైదానాన్ని పరిశీలించారు. ఈఈ మహేందర్ మాట్లాడుతూ మంత్రి సురేఖ ఆదేశాల మేరకు రంగలీలా మైదానంలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు లైటింగ్, మైక్, షార్పీలు, గుట్టపైన లైటింగ్, ఏర్పాట్లతో పాటు బతుకమ్మ విగ్రహానికి కలర్స్, గ్రౌండ్‌లో ప్యాచ్‌వర్క్‌లు, వేదికకు కలర్లు, పేయింటింగ్, తదితర పనులను వెంటనే చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్‌బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూధన్, కోశాధికారి మండా వెంకన్నగౌడ్, సహాయ కోశాధికారి వెలిదే శివమూర్తి, ట్రస్ట్ ఛైర్మన్ వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, నాగపూరి రంజిత్‌గౌడ్, వెంకటేశ్వర్లు, కార్యదర్శులు వాసు, అజయ్, అఖిల్‌గౌడ్, అశోక్, సహాయ కార్యదర్శులు మహేష్, శ్రీను, వేణు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ హైమావతి



వివరాలు తెలుసుకుంటున్న ప్రాజెక్టు డైరెక్టర్ హైమావతి

వరంగల్ మెడికల్, అక్టోబరు 3: వివిధ వ్యాధులకు గురైన రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆమె గురువారం ధర్మసాగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంజీఎం ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల తీవ్రత, మందుల సరఫరా, వైద్యులు సేవలు, అందుబాటులో ఉన్న పడకలు, వైద్య సేవలు, ల్యాబ్ పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. అలాగే ఆస్పత్రిలోని అన్ని విభాగాలను సందర్శించారు. జనవరి నుంచి సెప్టెంబరు వరకు నమోదైన డెంగీ, మలేరియా వివరాలను, ఖాళీగా ఉన్న డాక్టర్లు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేషంట్లకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్.మురళి, హనుమకొండ డీఎంహెచ్‌వో డాక్టర్ కె.లలితాదేవి, వరంగల్ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ సాంబశివరావు, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ టి.మదన్‌మోహన్‌రావు, ఆర్ఎంవో డాక్టర్ కె.మురళి, డాక్టర్ రాజ్‌కుమార్, వైద్యాధికారి గోపిచంద్ పాల్గొన్నారు.

21వ డివిజన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు

ఆటోనగర్, అక్టోబరు 3: నగరంలోని 21వ డివిజన్ ఎల్బీనగర్‌లో భారతీయ జనతా పార్టీ నగరశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ తూర్పు నియోజకవర్గంలో పర్యటించి సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు. 21వ డివిజన్‌లో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు నేతృత్వంలో స్థానికులు సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్, జిల్లా సభ్యత ప్రముఖ్ కుసుమ సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, సముద్రాల పరమేశ్వర్, రఘునారెడ్డి, నాగరాజు, మురళీకృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు

శంభునిపేట, అక్టోబరు 3: బతుకమ్మ ఉత్సవాలకు అన్ని ఏర్పా ట్లు చేస్తున్నట్లు 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మస్వామి అన్నారు. మెట్టు దర్వాజ వద్ద గల బతుకమ్మ ఆటస్థలాన్ని గురువారం మున్సిపల్ సిబ్బందిచే చదును చేపించారు. కార్యక్రమంలో రాణి రుద్రమ దేవి బతుక మ్మ ఉత్సవ సమితి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్, పాల్గొన్నారు.

● రంగశాయిపేటలోని రామాలయంతో పాటు విశ్వనాథకాలనీ, సాయినగర్ కాలనీ, నాగేంద్రనగర్, రాంగోపాలపురం ప్రాంతాలలో అటుకుల బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. అటుకు లు బెల్లాన్ని నైవేద్యంగా పెట్టి గౌరమ్మను పూజించారు.

● ఖిలావరంగల్: బద్దుల బతుకమ్మ పండుగ కోసం ఆటమైదానాలలో పెరిగిన ముళ్ళపొదలు, చెత్తా చెదారాలు, చెరువులలో పెరిగిన గుర్రపు డెక్కను నగరపాలక సంస్థ సిబ్బంది, కూలీలు తొలగిస్తున్నారు. ఈ క్రమంలో కట్టమల్లన్న చెరువు చుట్టూ పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వస్కుల బాబు, సూప ర్‌వైజర్ భాస్కర్, జవాన్ శంకర్, నాయకుడు గబ్బెట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాజీపేట-ఖమ్మం సెక్షన్‌లో డీఆర్‌ఎం విండో ఇన్‌స్పెక్షన్

గిర్మాజీపేట, అక్టోబరు 3 : శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ కాజీపేట -ఖమ్మం సెక్షన్‌లో విండో ఇన్‌స్పెక్షన్ చేయనున్నారు. ఖమ్మం, భద్రాచలం మధ్య పార్థసారథి రైల్వేస్టేషన్‌లో నూతనంగా నిర్మించిన గూడ్స్ షెడ్‌ను ఆయన ప్రారంభించనున్నారు. శుక్రవారం ఉదయం 9.10 గంటలకు ప్రత్యేక రైలు(సెలూన్)లో రైల్వే అధికారులతో కలిసి ఆయన సికింద్రాబాద్ నుంచి బయలుదేరి కాజీపేట నుంచి ఖమ్మం వరకు విండో ఇన్‌స్పెక్షన్ చేస్తూ మధ్యాహ్నం ఖమ్మం చేరుకుంటారు. ఖమ్మం నుంచి డీఆర్‌ఎం రోడ్డు మార్గంలో పార్థసారథిపురం రైల్వేస్టేషన్‌కు చేరుకుని నూతనంగా నిర్మించిన గూడ్స్ షెడ్, వెయింగ్ బ్రిడ్జి ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. సాయంత్రం ఖమ్మం నుంచి ప్రత్యేక రైలులో సికింద్రాబాద్ చేరుకుంటారు.

వైభవంగా దేవీ నవరాత్రోత్సవాలు

● ఆలయాల్లో చండీ హోమాలు, కుంకుమ పూజలు, అన్నదానాలు

● మండపాలలో దుర్గామాత విగ్రహాల ఏర్పాటు

వరంగల్ కల్చరల్, అక్టోబరు 3: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారం నగరంలో నేత్రపర్వంగా ప్రారంభమయ్యాయి. ఆలయాల్లో, మండపాలలో కలశ స్థాపన చేసి ఉత్సవాలను ప్రారంభింపచేశారు. ఎంజీఎం సెంటర్ శ్రీనివాస కాలనీలోని శృంగేరి శంకర మఠంలోని శ్రీశారదదేవి అమ్మవారికి నవరాత్రి పూజలు మొదటి రోజు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు సంగమేశ్వర జోషి ఆధ్వర్యంలో జరిగిన పూజలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించి, అన్నదానం ప్రారంభించారు. ఎంజీఎం సెంటర్‌లోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాలు ప్రారంభమైనట్లు ఆలయ చైర్మన్ వొద్దిరాజు వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ములుగురోడ్‌లోని శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో నవరాత్రి ఉత్సవాలు, చండీహోమం, గురుపూజ, అమ్మవారి విశేషపూజలు చేశారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం, రామలింగేశ్వర, దుర్గేశ్వర, భోగేశ్వర, కాశీ విశ్వేశ్వర, కనకదుర్గా ఆలయాలతో పాటు బట్టల బజార్, రామన్నపేట, ఎంజీఎం సెంటర్, స్టేషన్ రోడ్డు, పిన్నవారి వీధి మార్కండేయ గల్లీ ప్రాంతాలలో అమ్మవారి విగ్రహాలను మండపాలలో ఏర్పాటు చేశారు. వీటితో పాటు శివనగర్‌లోని శివభక్త మార్కండేయ దేవాలయం, పద్మశాలీ పరపతి సంఘం దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమాల్లో ఆలయ నిర్వాహకులు , ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

● శంభునిపేట: రంగశాయిపేట రామాలయంలో శ్రీరామ భజన మండలి మహిళా విభాగం ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. కురుమ జెండా వద్ద యువకులు, హనుమాన్ ఆలయంలో, భవానీ శంకరాలయం, శంభునిపేట ప్రాంతాలలో వేడుకలు ప్రారంభించారు. గాంధీ విగ్రహం వద్ద వీర హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రతిష్ఠించారు. అనంతరం అమ్మవారు బాలత్రిపురసేని అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వేడుకల్లో కార్పొరేటర్‌లు గుండు. చందన పూర్ణచందర్, పోశాల. పద్మస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కేడల. పద్మజనార్దన్, కర్నె రవీందర్, శేర్ల. అనిల్ కుమార్, వలుపదాసు. కృష్ణ పాల్గొన్నారు.

● ఆటోనగర్ : కొత్తవాడలో వారాహి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. 25 మంది భవానీ మాత మాలధారణ చేశారు. మూడో రోజు అమ్మవారిని లక్షా 16వేల నోట్లతో అలంకరించనున్నట్టు ప్రముఖ కాంట్రాక్టర్ బత్తిని భరత్ తెలిపారు. 5వ రోజు దేవిని లక్ష గాజులతో అలంకరించనున్నామన్నారు.

● పోచమ్మమైదాన్: పైడిపెల్లిలో భద్రకాళి యూత్ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైయ్యాయి. కార్పొరేటర్ జన్ను షిభారాణి, బీఆర్ఎస్ నాయకుడు జన్ను అనిల్‌కుమార్ ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు జన్ను సుధాకర్, గట్టు బాలరాజు, ఇటికాల సాంబయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు జన్ను శంకర్, ఉప్పుల రవి, జన్ను రాజ్‌కుమార్, కన్నెబోయిన నాగరాజుయాదవ్, వడ్డె మానుకోట శంకర్ పాల్గొన్నారు. అలాగే గ్రామంలోని అతి పురాతన శివాలయంలోని పార్వతీ అమ్మవారికి పూజలు నిర్వహించారు. రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాయాదవ్ హాజరై చీర, సారె, ఒడిబియ్యం సమర్పించారు.



అమ్మవారికి సారె సమర్పిస్తున్న రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాయాదవ్



దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపనలో కాంట్రాక్టర్ భరత్, భవానీ మాలధారణ తీసుకున్న భక్తులు



రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో నవరాత్రి అలంకరణ



శంకర మఠంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



ఆంధ్రజ్యోతి WARANGAL RURAL శుక్రవారం 4 అక్టోబరు 2024

వరంగల్ రూరల్

• నర్సంపేట • దుగ్గొండి • చెన్నారావుపేట • ఖానాపురం • నల్లబెల్లి • నెక్కొండ • పర్వతగిరి • వర్ధన్నపేట • రాయపర్తి • సంగెం • గీసుగొండ



స్వాగతం పలుకుతున్న తండావాసులు

బంజార యువతికి ఘన స్వాగతం

రాయపర్తి, అక్టోబరు 3: సౌత్ కొరియా రాజధాని సీయోల్‌లో జరిగిన హోమ్‌లెస్ ఫుట్‌బాల్ ప్రపంచ కప్‌లో ప్రతిభ కన బర్చిన బంజార యువతి ఆంగోతు కావేరిని పలువురు అభి నందించారు. గురువారం మండలంలోని సొంత గ్రామమైన పన్యానాయక్ తండాకు వచ్చిన క్రీడాకారిణి కావేరిని తండాకు చెందిన వారంతా ఎదురేగి ఘనంగా సత్కరించారు. సౌత్ కొరియా రాజధాని సీయోల్‌లో సెప్టెంబరు 21 నుంచి 28 వరకు జరిగిన హోమ్‌లెస్ ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో కావేరి ప్రతిభ కనబర్చిందని వివరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి శాంతి స్వరూప్, మాజీ సర్పంచ్ భూక్యావెంకట్రాం, డాక్టర్ భూక్యా రాజా రాంనాయక్, భూక్యా రవి, శ్రీను, అనిల్, పాప, లక్పతి, వెంకన్నలతో పాటు పలువురు పాల్గొన్నారు.

కల్వర్టు తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేయండి



వెంకటాపురంలో కల్వర్ట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, అక్టోబరు 3 : గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా కల్వర్టు దెబ్బతినడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతుండడంతో కల్వర్టును వెంటనే తాత్కాలికంగా మర మ్మతులు చేయాలంటూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారులకు ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే కల్వర్టును పరిశీలించి వాహనాల రాకపోకల్లో కలుగుతున్న ఇబ్బందులను గుర్తించారు. ప్రస్తుతం వర్షపు నీరు పోవడానికి పైపులను అమర్చి వాహనాల రాకపోకలు జరిగేలా చూడాలన్నారు. ఈ కల్వర్టు వరంగల్- మహబూబాబాద్ ప్రధాన రహదారిలో ఉండడంతో లో లేవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని, నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. రాత్రి సమయంలో వాహనాల రద్దీ తక్కువగా ఉంటుందని వెంటనే మరమ్మతు చేయిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో నర్సంపేట టీపీసీసీ మెంబరు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ, నర్సంపేట మార్కెట్ కమిటీల చైర్మన్‌లు రావుల హరీష్‌రెడ్డి, పాలాయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, రావుల మైపాల్‌రెడ్డి, తిరుమల్, శ్రీనివాస్, వంగాల బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏవీఆర్ ఆశయ సాధన కోసం పాటుపడాలి

నర్సంపేట టౌన్ : సహకార సిద్ధాంతకర్త, న్యాయవాది దివంగత అర్శనపల్లి వెంకటేశ్వర్‌రావు (ఏవీఆర్) ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని మగ్దుంపురంలో గురువారం అర్శనపల్లి వెంకటేశ్వర్‌రావు వర్ధంతి సభ అర్శనపల్లి ప్రభాకర్‌రావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో సహకార వ్యవస్థ బలోపేతానికి ఏవీఆర్ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గోపు జైపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, హంసలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : ప్రముఖ క్రిమినల్ న్యాయవాది దివంగత అర్శనపెల్లి వెంకటేశ్వర్‌రావు (ఏవీఆర్) ఆశయ సాధన కోసం కృషి చేయాలని సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారయణరెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో ఏవీఆర్ 15వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతకింది వంశీ, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, మజ్జిక రాంబాబు, ఎడ్ల నారాయణరెడ్డి, డైరెక్టర్ రాజు, బషీర్, గోపి, మహేందర్‌రెడ్డి, సీఈవో చిట్టి రవి, రమేష్, సలీం, రాఘవులు డైరెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి అధ్యాపకులు పాటుపడాలి

నర్సంపేట టౌన్, అక్టోబరు 3 : విద్యార్థుల విద్యాభివృద్ధికై అధ్యాపకులు పడాలని, సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. పట్టణంలోని భద్రకాళి వొకేషనల్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలను విద్యార్థులు అధ్యయనం చేయాలన్నారు. కళాశాలలో విద్యార్థులకు ఆన్‌లైన్‌లో అడ్మిషన్లలో తలెత్తుతున్న సమస్యలను ప్రిన్సిపాల్స్ పరిష్కరించాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దిలీప్, బొద్దిరెడ్డి నర్సింహారెడ్డి, కళాశాల చైర్మన్ గాదె సింధురమేష్, పాశికంటి రమేష్, జినుకల రజనీకుమార్, కాసుల రవికుమార్, ప్రిన్సిపాల్ మనోహర్ పాల్గొన్నారు.

రెజ్లింగ్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

దుగ్గొండి, అక్టోబరు 3 : మండల కేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు అండర్, 14, 17 ఏళ్ల బాలికల విభాగంలో గత నెల 30న ఉమ్మడి జిల్లాస్థాయి రెజ్లింగ్ క్రీడలు హన్మకొండలోని జెఎన్ఎస్ మైదానంలో నిర్వహించగా వారు పాల్గొని ప్రతీభ చూపి రాష్ట్రస్థాయి రెజ్లింగ్ క్రీడలకు ఎంపికైయ్యారు. నల్లరి అపర్ణ 58 కిలో విభాగంలో లెంకాల వర్ష 46 కిలోల విభాగంలో పాల్గొని ప్రతీభ చూపి జిల్లా మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ నాగనబోయిన రవియాదవ్ గురువారం వెల్లడించారు. ఈసందర్భంగా విద్యార్థులను రవియాదవ్ అభినందించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ భిక్షపతి, ప్రిన్సిపాల్ మణికంఠ రవి, కోచ్ దేవేందర్ పీఈటీలు అంజద్‌పాష, విజయ్, సందీప్‌లు పాల్గొన్నారు.

ఎస్ఐగా బానోతు చందర్ బాధ్యతల స్వీకరణ



చందర్

వర్ధన్నపేట, సెప్టెంబరు 3 : నూతన ఎస్ఐగా బానోతు చందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. వర్ధన్నపేటలో ఎస్ఐగా పని చేసిన ప్రవీణ్‌కుమార్ కాకతీయ యూనివర్సిటీ ఎస్ఐగా బదిలీపై వెళ్లారు. వరంగల్ ఎస్‌బీ స్పెషల్ బ్రాంచ్‌లో ఎస్ఐగా పనిచేసిన బానోతు చందర్ బదిలీపై వర్ధన్నపేటకు ఎస్ఐగా వచ్చారు. ఎస్ఐ చందర్ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడంలో తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

తండాల్లో తండ్లాట

గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి శూన్యం
పక్కా రోడ్ల సౌకర్యానికి దూరం
బస్సు సౌకర్యమెరగని నూతన పంచాయతీలు

నెక్కొండ, అక్టోబరు 3 : పది సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మండలంలోని 15 గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతాయని గిరిజనులు సంతోష పడ్డారు. వారి ఆనందం మున్నాళ్ల ముచ్చటే అయింది. గిరిజన తండాల్లో అంతర్గత రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టలేదు. దీంతో తండా వాసులు అడుగుతీసి అడుగు వేయడానికి నరకయాతన పడాల్సి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ నిధులు పంచాయతీలకు చేరడం లేదని గిరిజనులు, ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 78 గిరిజన తండాలు ఉండగా 80 శాతం తండాలకు మండల కేంద్రం నుంచి పక్కా రోడ్డు సౌకర్యం లేదు. రాకపోకలకు గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు తండాల్లో అంతర్గత రోడ్లు కూడా అధ్వానంగా మారాయి.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ

కాల్వలు లేక డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. మట్టి రోడ్లపైకి చేరుతున్న మురుగు నీటికి వర్షపు నీరు తోడవడంతో వీధుల్లో తిరగాలంటే గిరిజనులు నానా ఇబ్బందుల పడాల్సి వస్తుంది. నీరు రోడ్ల వెంట నిల్వడంతో దుర్గంధం, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో గిరిజనులు జబ్బుల బారిన పడుతున్నారు. పలు తండాల్లో తాగు నీటి కోసం వ్యవసాయ బావులను ఆశ్రయిస్తున్నారు. తండాల్లో పాఠశాలలు ఉన్నా నిత్యం ఉపాధ్యాయులు రావడం లేదు. తండాల్లో పాఠశాలలు ఎప్పుడు తెరుస్తారో తెలియక పోవడంతో గిరిజనులు వారి పిల్లలను నెక్కొండ, వరంగల్ తదితర దూర ప్రాంతాలకు పంపిస్తున్నారు. జీపీల ఏర్పాటుతో తమ సమస్యలు పరిష్కారమవుతాయనుకున్నా నిధుల కొరతతో వారి ఆశలు అడియాశలవుతున్నాయి.



అజ్మీరామంగ్యతండా రోడ్డు

పత్తాలేని పంచాయతీ భవనాల నిర్మాణం

మండలంలో 15 జీపీలు ఏర్పడి రెండేళ్లు పూర్తయినా పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మాత్రం విడుదల కాలేదు. ఇటీవల మండలంలోని ఒక్క వాగ్యానాయక్‌తండా రూ.20 లక్షల ప్రభుత్వ నిధులతో భవనాన్ని నిర్మించారు. మిగతా తండాల్లో ఖాళీగా ఉన్న పాఠశాల భవనాల్లో తాత్కాలికంగా జీపీ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. పంచాయతీలకు భవనాలు లేక పాలన కష్టమవుతుందని కార్యదర్శులు వాపోతున్నారు.

బస్సు సౌకర్యానికి ఆమడ దూరం..

15 తండాలకు రోడ్ల సౌకర్యం లేకపోవడంతో బస్సు సౌకర్యం లేకుండా పోయింది. ఆర్టీసీ కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు, పిల్లలు పొందలేక పోతున్నారు. పాఠశాలలకు వెళ్లడానికి విద్యార్థులకు కాలి నడకే శరణ్యమవుతుంది.



అసంపూర్తిగా మహబుబ్‌నాయక్‌తండా జీపీ భవనం

జీపీలుగా ఏర్పడ్డ తండాలు

మండలంలో 500 జనాభా పైబడి ఉన్న కస్నాతండా, వెంకట్‌తండా, నక్కలగుట్టతండా,చెరువుముందలితండా, పిట్టకాలుబోడుతండా, మహబుబ్‌నాయక్‌తండా, రామన్నకుంటతండా, టేకులకుంటతండా, హరిచంద్‌నాయక్ తండా, దేవునితండా, అజ్మీరమంగ్యాతండా, లావుడ్యా వాగ్యానాయక్‌తండా, రెడ్యానాయక్‌తండా,మూడుతండా, నెక్కొండ తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డాయి.



కస్నాతండా గ్రామ రోడ్డు

పాలకుల చుట్టూ ప్రదక్షిణ

నూతన జీపీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ పాలకులు, అధికారుల చుట్టూ అజ్మీరమంగ్యా తండాలోని హతీరాం సేవా యూత్ సభ్యులు ఆరు నెలలుగా ప్రదక్షిణలు చేస్తున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి, వరంగల్ కలెక్టర్ సత్యశారద, మండల స్థాయి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్నారు. అయితే వారి నుంచి హామీలు తప్ప అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని యూత్ సభ్యులు తెలిపారు.

నిధుల లేమితో అభివృద్ధి ఎలా ?

మాలోత్ దేవేందర్, ప్రైవేట్ ఉపాధ్యాయుడు, మహబుబ్‌నాయక్‌తండా



మా తండా జీపీ భవన నిర్మాణం నిధులలేమితో అర్థాంతరంగా నిలిచిపోయింది. పరిపాలన ఇబ్బందిగా మారింది. కనీసం పంచాయతీకి సంబంధించిన రికార్డులను భద్రపర్చడం కష్టమవుతుంది. భవనంలేక పాలన కత్తిమీద సాము గా తయారయ్యింది. పంచాయతీ భవనాలను వెంటనే నిర్మించాలి. నూతన జీపీల్లో అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి.

డిజిటల్ కార్డుల పైలట్ ప్రాజెక్టును విజయవంతం చేయాలి



నర్సంపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, అక్టోబరు 3 : కుటుంబ డిజిటల్ కార్డుల పైలెట్ ప్రాజెక్టు సర్వే కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని 18వ డివిజనల్‌లో డిజిటల్ స్మార్ట్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వేను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ గతంలో ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, ఓటరు ఐడికార్డుల్లాగా వేర్వేరుగా కాకుండా ఒక్కటే స్మార్ట్‌కార్డుగా కుటుంబ డిజిటల్ కార్డు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ రాజ్‌కుమార్, కమిషనర్ జోన, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, బత్తిని రాజేందర్, వేముల సాంబయ్యగౌడ్, ఎలకంటి విజయ్ పాల్గొన్నారు.

• దుగ్గొండి: కుటుంబ డిజిటల్ కార్డులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిపొందుతారని, ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపు నిచ్చారు. మండలంలోని మదిరలో గురువారం కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేను ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీవో కృష్ణవేణి, ఎంపీడీవో అరుంధతి, తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, డీటీ ఉమాదేవి, ఎంపీవో శ్రీధర్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు ఇంగే రామారావు, దంజ్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రెల బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, చుక్క రమేశ్, డ్యాగం శివాజీ, బండారి ప్రకాశ్, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

• వర్ధన్నపేట: రేషన్ కార్డుల స్థానంలో ప్రభుత్వం డిజిటల్ కార్డులను అందిస్తుందని వర్ధన్నపేట మునిసిపల్ కమిషనర్ ఈ.జోనా తెలిపారు. గురువారం పట్టణ కేంద్రంలోని పదో డివిజన్‌లో మునిసిపల్ అధికారులు డిజిటల్ సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సర్వే అధికారులు పాల్గొన్నారు.

• వర్ధన్నపేట రూరల్: మండలంలోని దివిటిపెల్లిలో ఫ్యామిలీ డిజిటల్ సర్వేను గురువారం వరంగల్ జిల్లా డీఆర్డీఏ పీడీ కౌసల్యాదేవి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఒక్కరోజులో 40 కుటుంబాలను సర్వే చేశామన్నారు. కార్యక్రమంలో వర్ధన్న పేట ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీవో ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

• సంగెం: ఫ్యామిలీ డిజిటల్ సర్వేను గురవాఆరం మండలంలో ప్రారంభించారు. మండలంలోని కృష్ణానగర్‌ను పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేసినట్లు తహసీల్దార్ రాజకుమార్ చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాసర్ల రవీందర్, ఎంపివో కొమురయ్య జీపీ కార్యదర్శి ఖలీల్ పాల్గొన్నారు.

ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



బుధరావుపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో దుర్గామాత పూజ

నర్సంపేట, అక్టోబరు 3 : నర్సంపేట పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శైలపుత్రి అలంకరణ, బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు శింగిరికొండ మాధవశంకర్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు అంచూరు కృష్ణమూర్తి, నాగమల్ల కృష్ణమూర్తి, పిన్నా రామనాథం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

• దుగ్గొండి : మండలంలోని గ్రామాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభించారు. మండలంలోని తిమ్మంపేటలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయం, దుగ్గొండి తదితర గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి రాము, నిర్వాహకులు పాల్గొన్నారు.

• ఖానాపురం: మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో, బుధరావుపేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రంగాపురంలో, అశోక్‌నగర్‌లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించి శరన్నవరాత్రి వేడుకలను ప్రారంభించి పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి, వెంకటేశ్వరస్వామి ఆలయల అర్చకులు పర్వతపు శివప్రసాద్‌శాస్త్రి, వేణుకుమార్, నిఖిల్, మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకట నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఎనుగుతల వెంకటనారాయణ, ఉపాధ్యక్షుడు గిరగాని నర్సయ్య, చెడిపాక ఉపేందర్, మల్యాల మధుకర్, బైరెడ్డి వసుమతి-మల్లారెడ్డి పాల్గొన్నారు.

•నెక్కొండ: నెక్కొండ శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో, అంబేడ్కర్ సెంటర్‌లో శాంభవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, హనుమాన్ దేవాలయం సమీపంలోని హనుమాన్ వీధిలో, నెక్కొండ తండాలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటుచేసి భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు బీవీఎన్ శాస్త్రి, శ్రావణ్ శాస్త్రి, భవిశాస్త్రి పూజా కార్యక్రమాలను చేశారు. భక్తులు అధిక సంఖ్యల్లో పాల్గొన్నారు.

• గీసుగొండ : మండలంలోని ధర్మారం, ఎలుకుర్తి గ్రామాల్లో దుర్గమాత విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. ఎలుకుర్తిలో అమ్మవారిని మొదటి రోజు బాలత్రిపుర సుందరిదేవి రూపంలో అలంకరించారు. అర్చకులు బాగవతుల మోహన్‌శర్మ ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు.

• నల్లబెల్లి: శ్రీవాగ్దేవి యువజన కళా సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హనుమాన్ దేవస్థానం ప్రాంతంలో గల వాగ్దేవి కళా వేదికపై గురువారం దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను కడవెండి గణేష్ శర్మ, ఉప్పునూతల ప్రభాకర్‌స్వామి, పురోహితులు వేద మంత్రాలతో అమ్మవారిని ప్రతిష్ఠించారు. మొదటి రోజు అమ్మవారిని బాలా త్రిపుర సుందరి అవతారంలో అలంకరించారు. విగ్రహదాత దాస్యం శ్రీదేవి రామ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తిరునగరి వాణిదేవి వెంకటేశ్వర్లు, కళా సంస్థ గౌరవ అధ్యక్షులు సామల వీరన్న, బొద్దుల సాంబమూర్తి, అధ్యక్షులు రఘుశాల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి ఉడుత నవీన్, ఉపాధ్యక్షుడు కొండ్లె శ్రావణ్, ఉడుత స్వామి, కార్యదర్శులు గాజుల ప్రభాకర్, కొండ్లె సతీష్, కోశాధికారి చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత విగ్రహాలకు విరాళం

రాయపర్తి: మండలంలోని పలు గ్రామాల్లో నెలకొల్పుతున్న దుర్గామాత విగ్రహాలకు విరాళాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. గురువారం మండలంలోని తిర్మాలయపల్లి, కొండూరు గ్రామాల్లో ఫౌండేషన్ చైర్మన్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ దుర్గమాత విగ్రహ ప్రతిష్ఠ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముద్రబోయిన వెంకన్న, శోభన్, రమేష్, సందీప్, వెంకన్న, సత్తయ్యరావు, కర్ర సరిత, రవీందర్ పాల్గొన్నారు.

రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



ఆశాలపల్లిలో రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

సంగెం, అక్టోబరు 3 : ఆశాలపల్లి-రాంచంద్రాపురం వరకు నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి గురువారం సందర్శించి పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ఇటీవల కాపులకనపర్తిలో బ్రిడ్జి నిర్మాణ సమయంలో వాహనాల రాకపోకలను ఈ గ్రామం నుంచి వెళ్లడం వలన గ్రామంలోని ప్రధాన రహదారి దెబ్బతిన్నదని గ్రామ మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్ వివరించారు. వర్షం పడిన సమయంలో రోడ్డు బురదతో నడవలేని దుస్థితి వచ్చిందని, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు పలు ఇబ్బందుల పడుతున్నారని వివరించారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిషోర్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పారిశుధ్య కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి రెడ్డి చెప్పారు. గురువారం తీగరాజుపల్లిలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ కరోనా సమయంలో పారిశుధ్య కార్మికుల సేవలు మరిచిపోలేవన్నారు. అర్హులైన వారందరికీ రైతు రుణ మాఫీ చేయడానికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాసర్ల రవీందర్,డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో గ్రంథాలయాలు ఏర్పాటుకు కృషి

సంగెం, అక్టోబరు 3 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి రియాజ్ అన్నారు. గురువారం తీగరాజుపల్లిలో గ్రంథాలయంను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యువత ఉన్నత చదువుల్లో రాణించేందుకు విజ్ఞాన కేంద్రాల ఏర్పాటుతో పాటు ప్రత్యేక శిక్షణ అందించేందుకు కృషిచేస్తున్నదని చెప్పారు. గ్రామాల్లో ఏర్పాటు చేసే గ్రంథాలయాల నిర్వహణ కోసం గ్రామస్థులందరు సహకారం అందించుకోవాలని చెప్పారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ యువత భవిష్యత్ కోసం గ్రంథలయంలో పోటి పరీక్షల్లో తర్ఫీదు పొందేందుకు పుస్తకాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, అంజన్‌రావు, అధ్యాపకులు ఉత్తమ అధ్యాపకుడు అవార్డుగ్రహీత వాసం శ్రీనివాస్, అధ్యాపకులు ప్రవీణ్, శేషు పాల్గొన్నారు..

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థికసాయం

సంగెం, అక్టోబరు 3 : మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ బిట్ల రాజేశ్వర్ గురువారం మృతిచెందగా మండలంలోని పలు గ్రామాల్లోని ఫొటో గ్రాఫర్లు మృతుడి కుటుంబానికి రూ.60వేల ఆర్థికసాయం అందించారు. ఫొటోగ్రాఫర్ల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రుద్ర లింగమూర్తి, దయాకర్, సత్యం, మండల ఫొటోగ్రాఫర్లు అనుమాండ్ల రాజు, ఎండి ఫక్రుద్దీన్,కంచం మహేందర్, దేవులపల్లి రాజు, ఎస్‌కే అజ్మత్‌అలీ, రావుల రమేష్, కుందారపు సతీష్ ఉన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి



చంద్రమౌళి (ఫైల్)

చెన్నారావుపేట, అక్టోబరు 3 : మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్సపొందు తూ గురువారం మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం... చెన్నారావుపేట గ్రామానికి చెందిన చింతకాయల చంద్రమౌళి (50) అప్పులబాధతో గత నెల 30న ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు, చుట్టు పక్కల వారు గమనించి వెంటనే నర్సంపేట ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషయంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతునికి భార్య వినోద, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

నారక్కపేటలో చోరీ

నల్లబెల్లి, అక్టోబరు 3 : మండలంలోని నారక్కపేటలో ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. నారక్కపేట గ్రామానికి చెందిన పోగుల కుమారస్వామి గురువారం ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లాడు. తిరిగి మధ్యాహ్నం ఇంటికి రాగా తన ఇంటి తాళం పగులగొట్టి ఉంది. దీంతో అవాక్కయిన కుమారస్వామి ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని రూ.42వేలు చోరీకి గురైనట్లుగుర్తించాడు. అనంతరం స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరకుని తనిఖీచేశారు. నిందితులను గుర్తిం చి తనకు న్యాయం చేయాలని బాధితుడు పోలీసులను కోరాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తూముల ప్రశాంత్ తెలిపారు.

వాహన దొంగ అరెస్ట్

గీసుగొండ, అక్టోబరు 3 : మండలంలోని స్టేషన్ చింతలపల్లి వద్ద రైల్వే ఉద్యోగి ద్విచక్రవాహనాన్ని దొంగిలించిన వ్యక్తిని పట్టుకున్నట్లు రిమాండ్‌కు పంపినట్లు సీఐ బాబులాల్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ పడమర కోటకు చెందిన షైదా మహేష్ రైల్వే శాఖ చింతలపల్లి స్టేషన్‌లో ట్రాక్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 1న యథావిధిగా వరంగల్ కోట నుంచి ద్విచక్రవాహనంపై స్టేషన్‌కు వచ్చిన మహేష్ వాహనాన్ని టూల్ రూం వద్ద పెట్టి పనులకు వెళ్లాడు. అనంతరం తిరిగి ఇంటికి వెళ్లేందుకు వాహనం వద్దకు రాగా కనిపించక పోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్పందించిన పోలీసులు ఊకల్ క్రాస్‌వద్ద వాహనాలను చెక్ చేస్తుండగా తమిళనాడుకు చెందిన పెరుమల్ గోపీనాథ్ అనే వ్యక్తి వద్ద వాహనాన్ని బుధవారం రాత్రి గుర్తించారు. దీంతో గోపీనాథ్‌పై కేసు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

పంట రుణాల జాబితాను ప్రదర్శించాలి

దుగ్గొండి, అక్టోబరు 3 : బ్యాంకుల్లో రైతుల పంట రుణాల జాబితాలను ప్రదర్శించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నర్సంపేట నియోజక యూత్ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ డిమాండ్‌చేశారు. మండలంలోని గిర్నిబావిలో గురువారం ఆయన మాట్లాడారు. బ్యాంకుల ఎదుట పంట రుణ జాబితాలను పెట్టినట్లయితే రైతుల ఇబ్బందులు తీరుతాయన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలి

నర్సంపేట టౌన్, అక్టోబరు 3: మండలంలోని ముత్తోజిపేటలో జరిగిన నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం నర్సంపేట ఎంపీడీవో శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా గత సర్పంచ్, ఉపసర్పంచ్ రూ.3లక్షలు తమ సొంత అవసరాలకు వినియోగించుకున్నారని ఆరోపించారు. శ్మశానవాటిక కోసం నిధులను ఖర్చు చేశామని తెలిపారన్నారు. శ్మశానవాటిక నిర్మాణం కోసం చేసిన పనికి బిల్లులు సైతం తీసుకున్నప్పటికీ రూ.3 లక్షలను పంచాయతీ ఖాతాలో జమచేయలేదన్నారు. కార్యక్రమంలో విజేందర్ రెడ్డి, నవీన్, కుమారస్వామి, రహీం, అశోక్, పాల్గొన్నారు.

బీసీవైఎస్ జిల్లా కార్యదర్శిగా రాజు

దుగ్గొండి, అక్టోబరు 3 : మండలంలోని చంద్రయ్యపల్లికి చెందిన ఈర్ల రాజును బీసీ యువజన సం ఘం జిల్లా కార్యదర్శిగా నియమిం చినట్లు జిల్లా బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శ్రీనివాస్ గురువారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. యువజన జిల్లా కార్యదర్శిగా నియామకం చేసిన డ్యాగం శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.